# సీఎం కేసీఆర్‌తోనే పారిశ్రామిక ప్రగతి

- కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే..
- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ, అక్టోబర్ 31 : ఉమ్మడి రాష్ట్రంలో కరెంట సరఫరా సరిగ్గాలేక పవర్ హాలీడేలు ప్రకటించడంతో పారిశ్రామిక రంగం కునారిల్లిందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో సూర్య ఇండస్ట్రీస్ అధినేత ఉప్పల వెంకటేశ్వర్లను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం విద్యుత్ సమస్యను అధిగమించి, ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసే స్థాయికి ఎదిగిందన్నారు. ఇప్పుడు పవర్ హాలీడేల ఊసే లేదని, నిరంతర విద్యుత్ సరఫరాతో రాష్ట్రంలో వ్యాపార, వాణిజ్య రంగాలు ప్రగతి పథంలో నడుస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోనే రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం వచ్చిందన్నారు. తెలంగాణలో పారిశ్రామిక రంగం పురోగతి సాధించడంతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూలీలు ఉపాధి కోసం ఇక్కడికి వస్తున్నారని అన్నారు. నాణ్యమైన కరెంటు సరఫరాతో వ్యవసాయ రంగం ఊపందకుని రైతులకు చేతినిండా పనిదొరికి, పల్లెలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచి పనులతో మూడోసారి అధికారంలోకి ఖాయమైందని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని తెలిపారు. వందకు పైగా సీట్లను సునాయాసంగా గెలుస్తామని స్పష్టం చేశారు. 3 గంటల కరెంటు చాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే తన వైఖరిని ప్రకటించిందన్నారు. రబీలో రైతుబంధు నిలిపివేయాలని పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదుతో ఆ పార్టీకి ఎన్నికల్లో డిపాజిట్లు దక్కవన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో అంధకారం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, రామడుగు అచ్చుత్‌రావు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఉప్పల వెంకటేశ్వర్లు, సత్యం పాల్గొన్నారు.


సూర్య ఇండస్ట్రీస్ అధినేత వెంకటేశ్వర్లును కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్


మంత్రిని గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఘనంగా మంత్రి సత్యవతి పుట్టిన రోజు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 31 : రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో మంత్రి కేక్‌కట్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి నివాసంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అంగోతు బిందు, నూకల నరేశ్‌రెడ్డి, పర్కాల శ్రీనివాసరెడ్డి, మర్రి రంగారావు, కొంపల్లి శ్రీధర్‌రెడ్డి, రంగారెడ్డి, ముత్యం వెంకన్న, యాళ్ల మురళీధర్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్‌పాషా, గుగులోత్ శ్రీరామ్‌నాయక్, కురవి జడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


కొత్తగూడలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి త్రిపాఠి

## ఎన్నికల ఏర్పాట్లు చేయాలి

**ములుగు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ త్రిపాఠి**

కొత్తగూడ, అక్టోబర్ 31: ఎన్నికల కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని ములుగు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. మంగళవారం ఆమె ములుగు నియోజకవర్గం పరిధి కొత్తగూడ మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఓటర్ జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్లు, షామియానా వంటి మౌలిక వసతులు కల్పించాలన్నారు. దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాట్లు తదితరి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలన్నారు. కొత్తగా ఎంత మంది ఓటర్లు నమోదయ్యారు, ఎంతమంది షిఫ్ట్ అయ్యారు.., డూప్లికేట్ ఓటర్ల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో ఏఈఆర్‌వోల పాత్ర కీలకమైందని, తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. అనంతరం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి పాల్గొన్నారు.

**పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన కలెక్టర్**

గంగారం అక్టోబర్ 31 : ములుగు నియోజకవర్గ పరిధి గంగారం మండలంలోని గిరిజన బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ రాములు, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు యాకలక్ష్మి, జీపీ కార్యదర్శి స్వరూప పాల్గొన్నారు.

## వరి, పత్తి, మక్కజొన్న కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ కే శశాంక**

మహబూబాబాద్, అక్టోబర్ 31 : వరి, పత్తి, మక్కజొన్న పంటల కొనుగోళ్లకు అధికారులు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కే శశాంక ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. ధాన్యం దాదాపు 2.50 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉందని, అందుకు తగ్గట్టుగా 234 కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. నవంబర్ మొదటి వారంలో పంట కొనుగోలు కేంద్రాలకు రానున్నందున ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకుని అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పత్తి కొనుగోళ్లకు ఆరు సెంటర్లు, మక్కజొన్న కొనుగోళ్లకు 24 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన పంటను తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, డీఆర్డీవో సన్యాసయ్య, సహకార శాఖ అధికారి ఖుర్షీద్, పౌరసరఫరాల శాఖ అధికారి రవీందర్, సివిల్‌సప్లయ్ అధికారి కృష్ణవేణి, మార్కెటింగ్ అధికారి వెంకట్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ అధికారి శ్యామ్, వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి అధికారి లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి, జిల్లా సమన్వయకర్త అధికారి విజయ, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

మహబూబాబాద్, అక్టోబర్ 31 : సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ నేతృత్వంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పటేల్ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా పిలుస్తున్నామని గుర్తు చేశారు. వల్లబాయ్ పటేల్‌తో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలంగాణ ఆయన పోరాట పటిమతో 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనమైందన్నారు. వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన ఆ మహనీయుడికి నివాళులర్పించడం మంచి అనుభూతిని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏఆర్ డీఎస్పీ విజయ్‌ప్రతాప్, ఐటీ సెల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు నరేందర్, బాలాజీ వరప్రసాద్, ఇస్లావత్ శ్రీనివాస్, ఆర్ఐలు భాస్కర్, అనిల్, సోములు పాల్గొన్నారు.

## నీటి గుంతలో పడి బాలుడు మృతి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 31 : నీటి గుంతలో పడి బాలుడు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ పట్టణ శివారులో మంగళవారం సాయంత్రం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పట్టణ శివారులోని సలారుతండాకు చెందిన భూక్యా సుమన్, లలిత దంపతులకు ఇద్దరు కొడుకులున్నారు. భార్యాభర్తలు వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లగా, చిన్న కొడుకు సోమేశ్వర్ (5) ఆడుకుంటూ వెళ్లి ఇంటి ముందు ఉన్న నీటి గుంతలో పడ్డాడు. చాలా సమయం తర్వాత స్థానికులు గమనించి తల్లిదండ్రులకు సమాచారం అందించగా, వారు సోమేశ్వర్‌ను బయటకు తీసి దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. బాలుడి తల్లిదండ్రులు కన్నీరమున్నీరుగా విలపించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★శ్రీ విజయలక్ష్మి వెజ్ – నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర : 9030585133
KMM-10471

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

CHANGE OF NAME

I, **LAKSHMI SUNITHA DEVI** (New Name), previously called **SUNITHADEVI G** (Old Name), and residing at H.No. 9-18, Kothapally, Regonda, Jayashankar Bhupalpally District, T.S, India and solemnly declare.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565